- ఇద్దరు తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తుల బదిలీ
- తలసరి ఆదాయంతో జీడీపీని లెక్కించాలి: అశ్మీర్
- అమెరికాకు రికార్డు స్థాయిలో భారత విద్యార్థులు
- ఐఐఎంల స్వతంత్రతకు చెల్లు.. కేంద్రం నిబంధన
- కర్ణాటక సీఎం సిద్ధరామయ్యకు 1.9 కోట్ల మంచం

-లోపలి పేజీల్లో..



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA





మంగళవారం TUESDAY 14.11.2023 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+4+16 Pages: 14 +4+16/12 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 139 ‖ వెల (Price) రూ.6.50 | కార్తీక మాసం ప్రారంభం

మంగళవారం, సూర్యోదయం: 6-21, సూర్యాస్తమయం: 5-40. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం శరద్ రుతువు కార్తిక మాసం శుక్ల పక్షం తిథి: పాడ్యమి పగలు 2-37 వరకు. నక్షత్రం: అనురాధ రాత్రి 3-24. వర్జ్యం: ఉదయం 7-24 నుంచి ఉదయం 9-00 వరకు. రాహుకాలం: పగలు 2-49 నుంచి సాయంత్రం 4-14 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-36 నుంచి ఉదయం 9-22 వరకు, పునర్ దుర్ముహూర్తం: ఉదయం 10-44 నుంచి ఉదయం 11-35 వరకు. అమృతకాలం: సాయంత్రం 4-59 నుంచి సాయంత్రం 6-35 వరకు. నెహ్రూ జయంతి, బాలల దినోత్సవం.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline






అశ్వారావుపేట నియోజకవర్గంలో సోమవారం జరిగిన బీఆర్ఎస్ ప్రజాఆశీర్వాద సభకు భారీగా తరలివచ్చిన ప్రజలు. సభలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్

# మనదే విజయం

## కాంగ్రెస్ వచ్చేదిలేదు, సచ్చేదిలేదు.. ..ఇదే ఖాయం

- దశాబ్దాలుగా రాష్ట్ర సంపదంతా కాంగ్రెసోళ్లే పంచుకున్నరు
- బీఆర్ఎస్ వచ్చినంకనే సంపదను ప్రజలకు పంచుతున్నం
- సీతమ్మసాగర్ పూర్తితో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం
- తెలంగాణను కొనేందుకు పక్కరాష్ట్రం డబ్బు సంచులొస్తున్నయ్
- ఆగం కావొద్దు.. అమ్ముడుపోవద్దు.. ఆలోచించి ఓటెయ్యాలి
- ఖమ్మం జిల్లాలోని కరటక దమనకులకు తగిన బుద్ధి చెప్పాలి
- 3 గంటల కాంగ్రెస్సా? 24 గంటల బీఆర్ఎస్సా తేల్చుకోవాలి
- అశ్వారావుపేట, పినపాక, నర్సంపేట సభల్లో అధినేత కేసీఆర్

### "టూరిస్టులు కావాల్నా? జనంలో ఉండేటోళ్లు కావాల్నా?

వరంగల్ జిల్లాలో పెట్టాల్సిన మెడికల్ కాలేజీని నర్సంపేటలోనే పెట్టాలని పెద్ది సుదర్శన్‌రెడ్డి పట్టుబట్టి సాధించిండు. గోదావరి నీళ్లు వచ్చినా, పాకాల కింద రెండు పంటలు పండుతున్నా, కాళేశ్వరం నీటితో నర్సంపేటలో 270 చెరువులను నింపుతున్నా ఇదంతా సుదర్శన్‌రెడ్డి సాధించుకున్న ఘనత. గతంలో కొట్లాటలు, హత్యలతో కల్లోలంగా నర్సంపేట అంతా ఉండేది. ఈ పదేండ్లల్ల ప్రశాంతంగా ఉన్నది. ఎప్పుడూ మీ మధ్యనే ఉంటూ నర్సంపేటను బాగుచేసుకోవాలనే తలంపు ఉన్న సుదర్శన్‌రెడ్డి కావాల్నా? ఐదేండ్లకోసారి వచ్చే టూరిస్టులు కావాల్నా? ప్రజలు తేల్చుకోవాలి.

- సీఎం కేసీఆర్

హైదరాబాద్, నవంబర్ 13 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ ప్రజల కోసమని, ఈ ఎన్నికల్లో వెయ్యిశాతం తామే గెలుస్తున్నామని బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. వ్యవసాయానికి మూడు గంటల కరెంటు చాలంటున్న కాంగ్రెస్ నేతలు.. ఇప్పుడు రైతులు 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలంటూ కొత్త పాట పాడుతున్నారని ఆయన మండిపడ్డారు. 'రైతులు వాడేది 3 హెచ్‌పీ, 5 హెచ్‌పీ మోటర్లే. మరి 10 హెచ్‌పీ మోటర్లు మీ అయ్య కొనిస్తడా?' అని టీపీసీసీ చీఫ్ రేవంత్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ కాంగ్రెస్ నాయకులకు రాష్ట్ర రైతాంగానికి ఇవ్వాల్సిన కరెంటుపై, పొలాలకు వాడే మోటర్లపై కనీస అవగాహన లేదని మండిపడ్డారు. అలాంటి నాయకులు రాష్ట్ర రైతాంగం వెతలు తీరుస్తామని కథలు పడ్తున్నారని విమర్శించారు. సోమవారం అశ్వారావుపేట, పినపాక, నర్సంపేట ప్రజా ఆశీర్వాద సభల్లో కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కరెంటు 5 గంటలే ఇస్తున్నారని చెప్పారు. గతంలో పాలకులు ఏనాడూ రైతుల గురించి ఆలోచించలేదని, ఇప్పుడు తాము ఆలోచిస్తుంటే రకరకాల విమర్శలు చేస్తున్నారని, అందుకే అన్నీ ఆలోచించి ప్రజలు ఓటు వేయాలని కోరారు. 'ధరణిని బంగాళాఖాతంలో వేస్తమని కాంగ్రెస్ అంటున్నది. బంగాళాఖాతంలో వేసేది ధరణినా? లేకపోతే రైతులనా? అని ఎన్నిసార్లు అడిగినా కాంగ్రెస్ నుంచి ఏ సమాధానం రావడం లేదు. భూములపై › 2వ పేజీలో

### "పేదల గురించి కాంగ్రెసోళ్లు ఎన్నడూ ఆలోచించలే

కర్ణాటక నుంచి ఒక పెద్దమనిషి వచ్చిండు. అక్కడ ఉప ముఖ్యమంత్రట. కేసీఆర్ మా గొప్పతనం తెలుసా? మేము రూ.600 పింఛన్ ఇస్తున్నమని చెప్తున్నడు. ఏమిరా సన్నాసి మేం రూ.2000 ఇస్తంరా అని చెప్పిన. ఇది చాలదన్నట్టు.. నువ్వు కర్ణాటకకు రా.. వచ్చి చూడు అని మాట్లాడిండు. ఇంకోమాట ఏం చెప్తడు.. కర్ణాటకలో వ్యవసాయానికి 5 గంటల కరెంట్ ఇస్తున్నం తెలుసా? అంటున్నడు. 24 గంటల కరెంట్ ఇచ్చేకాడ.. మేం 5 గంటలు ఇస్తున్నమని చెప్తే దేంతో నవ్వాలో నాకైతే అర్థం కాలేదు. కాంగ్రెస్ పద్ధతి ఇట్లుంటది. కాంగ్రెసోళ్లు ఏనాడూ పేదల గురించి ఆలోచించలేదు.. ఆలోచించరు గూడా.


- సీఎం కేసీఆర్



ప్రమాదం జరిగిన అపార్ట్‌మెంట్‌పై అంతస్థు నుంచి బాలుడిని కాపాడుతున్న ఫైర్ సిబ్బంది

## తొమ్మిది మంది అగ్నికి ఆహుతి

- నాంపల్లి అపార్ట్‌మెంట్‌లో భారీ అగ్ని ప్రమాదం
- 21 మందిని కాపాడిన అగ్నిమాపక సిబ్బంది › 7
- గ్రౌండ్‌ఫ్లోర్‌లో అనధికార కెమికల్ గోడౌన్ నిర్వహణ
- పటాకులా? షార్ట్ సర్క్యూటా? కారణాలపై అధికారుల ఆరా
- సీఎం కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి
- మృతుల కుటుంబాలకు 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం



• పిడికిలెత్తిన పరిగి



వికారాబాద్ జిల్లా పరిగిలో సోమవారం సాయంత్రం నిర్వహించిన రోడ్‌షోలో మంత్రి కేటీఆర్ నినదిస్తుంటే.. ప్రతిస్పందనగా పిడికిలెత్తి జై కొడుతున్న జనం

# గృహజ్యోతి.. కాంగ్రెస్ ద్రోహం

## కర్ణాటకలో పేరుకే ఉచిత పవర్.. పేదోడికి బిల్లు ట్రిపుల్

- కన్నడిగుల నడ్డి విరుస్తున్న కాంగ్రెస్ సర్కారు
- ఉచిత విద్యుత్తు ఇస్తామని చెప్పి రెట్టింపు బిల్లులు
- గృహజ్యోతి పథకానికి ఎక్కడాలేని నిబంధనలు
- ఉచితమంటే నెలకు 200 యూనిట్లు ఉచితం కాదట
- గత ఏడాది వరకు వాడినంతే ఇప్పుడు ఉచితమట
- ఆ లిమిట్ ఒక్క యూనిట్ దాటినా మూడురెట్ల బిల్లు
- కొత్తగా కనెక్షన్ తీసుకొంటే 59 యూనిట్లే ఉచితం
- పెండింగ్ కరెంటు బిల్లులున్నా పథకానికి అనర్హులే!

ఉచిత విద్యుత్తు ఉచితం కాదంటున్నది కాంగ్రెస్. ఎలాంటి బిల్లు లేకుండా, రైతులకు పైసా కట్టాల్సిన అవసరం లేకుండా తెలంగాణలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు పూర్తిస్థాయిలో అమలవుతున్నది. ఇప్పటికి ఇదే బెస్ట్ పవర్ మాడల్. ఎన్నికలకుముందు ఇలాగే చెప్పి అధికారంలోకి వచ్చిన కర్ణాటక కాంగ్రెస్ మాత్రం ఇప్పుడు బిల్లుల మోత మోగిస్తున్నది. 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్తు అంటూ ఊదరగొట్టిన గృహజ్యోతిస్కీం అంటే ఏమిటో చూద్దామనుకున్న కన్నడ ప్రజలకు ఇప్పుడు గుండె గు'బిల్లు'మని అంటున్నది. పేరుకే ఫ్రీ కరెంటే కానీ, గతంలో కంటే ఎక్కువ బిల్లు చెల్లించాల్సి రావడం అసలు మాయ. గత ఏడాది వరకు ఇంటికి 200 యూనిట్ల కన్నా ఒక్క యూనిట్ ఎక్కువ వాడినా స్కీం వర్తించకపోగా, వాడిన విద్యుత్తుకు మూడు రెట్లు చార్జీ చేస్తుండటంతో లబోదిబోమంటున్నారు. పోనీ కొత్త కనెక్షన్‌కైనా ఫ్రీ కరెంటు ఇస్తున్నారా అంటే అదీ లేదు. కేవలం కొత్త వాటికి 59 యూనిట్ల వరకే ఫ్రీ అంటూ కాంగ్రెస్ సర్కారు మెలిక పెట్టింది. ఎన్నికల నాటి ఆకర్షణీయ హామీ.. అధికారంలోకి వచ్చాక జేబులు ఖాళీ! ఇదీ కర్ణాటక గృహజ్యోతి! మరి కాంగ్రెస్ సర్కారా మజాకా!! › 4

### పగటిపూటే కరెంటివ్వండి

**సీఎం సిద్ధరామయ్యకు మంత్రి ఖండ్రే విజ్ఞప్తి**

అటవీప్రాంతాలకు దగ్గర్లో ఉన్న గ్రామాలకు త్రీ-ఫేజ్ కరెంటును పగటిపూట సరఫరా చేయాలని కర్ణాటక సీఎం సిద్ధరామయ్యకు అటవీశాఖ మంత్రి ఈశ్వర్ బీ ఖండ్రే విజ్ఞప్తి చేశారు. రాత్రిళ్లు విద్యుత్తు సరఫరా జరుగుతుండటంతో పొలాలకు వెళ్లే రైతులపై చిరుతలు, పులులు, ఏనుగులు వంటి అడవి జంతువులు దాడులు చేసే ప్రమాదమున్నదన్నారు. ఇదే విషయమై విద్యుత్తు మంత్రి కేజే జార్జ్‌కి కూడా లేఖ రాశారు.



# కాంగ్రెస్ గ్యాస్.. గ్యారెంటీలు బోగస్

## ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకునేందుకే పన్నాగం

- కర్ణాటకలో ఐదు గ్యారెంటీలకే గతి లేదు తెలంగాణలో ఆరు గ్యారెంటీల అమలా?
- సామాన్యులపై విద్యుత్తు చార్జీలతో దోపిడీ
- ఆ పార్టీని గెలిపించి కష్టాల్లో కర్ణాటక ప్రజలు
- హామీలు నెరవేర్చిన కేసీఆర్‌నే నమ్ముకోండి
- తెలంగాణ ప్రజలకు కర్ణాటక మాజీ సీఎం, జేడీఎస్ నేత కుమారస్వామి పిలుపు

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

బెంగళూరు, నవంబర్ 13 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ ఇచ్చే హామీలను అస్సలు నమ్మవద్దని తెలంగాణ ప్రజలకు కర్ణాటక మాజీ సీఎం, జేడీఎస్ నేత హెచ్‌డీ కుమారస్వామి పిలుపునిచ్చారు. హస్తం పార్టీ తమ రాష్ట్రంలో ఇచ్చిన ఐదు గ్యారెంటీలకు అతీగతీ లేదని, అలాంటిది తెలంగాణలో ఆరు గ్యారెంటీలు ఎలా అమలుచేస్తుందని ప్రశ్నించారు. కాంగ్రెస్ గ్యారెంటీలు పచ్చి బోగస్ అని వ్యాఖ్యానించారు. కర్ణాటక ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చినట్టే, తెలంగాణలోనూ అలాంటి ప్రయత్నం చేస్తున్నదని దుయ్యబట్టారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ, తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. తెలంగాణలో కేసీఆర్ సర్కారు హామీలన్నింటినీ నెరవేర్చిందని › 4వ పేజీలో